
ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


గాంధీచౌక్: రిక్కా బజార్ దాసాంజనేయ స్వామి ఆలయంలో నవమి వేడుకలు


నేలకొండపల్లి: రామదాసు ధ్యాన మందిరంలో కల్యాణం నిర్వహిస్తున్న పూజారి సౌమిత్రి రమేష్

రమణీయం.. రాములోరి కల్యాణం

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

శ్రీరామ నవమిని పురస్కరించుకుని మండలాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం సంప్రదాయ పద్ధతుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు తలపై ఊరేగింపుగా తీసుకొచ్చిన పట్టువస్త్రాలతో స్వామివార్లను అలంకరించి ఆలయాలు, వేదికల్లో అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ భక్తుల జయజయ ధ్వానాల మధ్య కల్యాణ తంతు జరిపించారు. కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కనులారా తిలకించారు. సాయంత్రం స్వామివారిని శోభయాత్రగా తీసుకొచ్చి తెప్పోత్సవం నిర్వహించారు. కాగా, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, తాగు నీరు, తీర్థం, బెల్లం పానకం పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్ పర్ణశాల రామాలయం వద్ద కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


ఖమ్మంరూరల్: టీఎన్జీవోస్ కాలనీలో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు


గాంధీచౌక్: ట్రంక్ రోడ్ వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు


నేలకొండపల్లి: కోరట్లగూడెంలో నిర్వహించిన వేడుకలో ఎస్సై ప్రవంతి పూజలు


గాంధీచౌక్: పట్టువస్త్రాలు, తలంబ్రాలతో వస్తున్న కిరాణ జాగిరి మర్చంట్స్ ప్రతినిధులు


గాంధీచౌక్ కల్యాణ వేడుకల్లో పాల్గొన్న సినీ నటులు


ఖమ్మంరూరల్: ఏదులాపురంలో స్వామి వారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు


ఖమ్మంఅర్బన్: ప్రశాంతినగర్‌లో స్వామివారిని ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు


కూసుమంచి: జీళ్లచెరువులో స్వామివారిని ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు


ఖమ్మం సహకారనగర్: కల్యాణానికి దేవతామూర్తుల విగ్రహాలతో వస్తున్న భక్తులు


గాంధీచౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న భక్త జనం


రఘునాథపాలెం: కామంచికల్‌లో అన్నదానం చేస్తున్న రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, ఎస్సై రవి


గాంధీచౌక్: హర్కారా బావి సెంటర్ వద్ద స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో పానకం పంపిణీ


కామేపల్లిలో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు


కూసుమంచి: లోక్యాతండాలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

కరాటే పోటీల విజేతలకు అభినందనలు

కూసుమంచి: కూసుమంచిలోని శివ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు గోవాలో జరుగుతున్న మూడో ఇంటర్‌నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచారు. జూనియర్ విభాగంలో అకాడమీకి చెందిన ఐదుగురు విద్యార్థులు మెడల్స్ సాధించగా.. విద్యార్థులు, కరాటే మాస్టర్ శివను గ్రామ సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్‌తో పాటు పలువురు గ్రామస్తులు అభినందించారు.

రక్త నమూనాలు సేకరణ


రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది

కూసుమంచి: కూసుమంచి గ్రామంలో బుధవారం రాత్రి కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఫైలేరియా సర్వేలో భాగంగా గ్రామస్తుల రక్త నమూనాలు సేకరించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టి నమూనాలు సేకరించారు. ఫైలేరియా విజృంభించకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఈ రక్తనమూనాలను సేకరిస్తున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. ఈ సర్వేలో సీహెచ్‌ఓ వలీయుద్దీన్‌తో పాటు పలువురు ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరానికి నీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులకు గురైంది. దానవాయిగూడెం వద్ద పైపులైన్ నుంచి నీరు లీకవుతోంది. దీంతో మున్సిపల్ సిబ్బంది నీటి సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేపట్టి నీటి లీకేజీని అరికట్టారు.

పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలి


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నేలకొండపల్లి: మండలంలోని మారుమూల పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, ఉపాధ్యక్షుడు కాళంగి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో ఆర్టీసీ బస్సులు రాని గ్రామాలు నేటికి ఉన్నాయంటే తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో రవాణా శాఖ మంత్రి ఉన్నప్పటికీ అనేక గ్రామాలు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవటం బాధకరమని అన్నారు. మండలంలోని అప్పలనరసింహాపురంకు 15 ఏళ్ల నుంచి బస్సు రావటం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బస్సు రానీ గ్రామాలను గుర్తించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దసరా
వినోద	బలగం, దసరా
సాయిరాం	బోళా
ఆదిత్య	దసరా
శ్రీనివాస	దాస్ కా దమ్కి
సుందర్	రంగ మార్తాండ

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	40		10
కాకర	38	చుక్కకూర	2
బోడ కాకర	48		10
బీర	50	తోటకూర	2
దొండ	36		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	66		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	20		15
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	26		15
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

ఎస్సీ వర్గీకరణలో మోసం చేసిన బీజేపీ


చింతపల్లిలో మాట్లాడుతున్న అశోక్


ఖమ్మంకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఖమ్మంరూరల్: గత ఎన్నికల్లో బీజేపీ ఎస్సీ వర్గీకరణపై హామీ ఇచ్చి నమ్మించి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు అశోక్‌మాదిగ తెలిపారు. మహాజన నేత మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఈనెల 23న నేలకొండపల్లిలో మొదలైన పాదయాత్ర గురువారం మండలంలోని చింతపల్లి, ఆరేకోడు, కాచిరాజుగూడెం, ఎంవెంకటాయపాలెంలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంద రోజుల్లో వర్గీకరణ చేపట్టి పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన బీజేపీ ఇంత వరకూ అమలు చేయకపోవడం దారుణమని తెలిపారు. ఇందుకు నిరసనగా నేడు(శుక్రవారం) కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి, వచ్చే నెల 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బీజేపీ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు టి. సురేష్‌మాదిగ, గుండెపంగు శ్రీకాంత్, సీహెచ్. వినయ్ మాదిగ, వంగేరి ఆనందరావుమాదిగ, బి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరానికి చేరిన ఎమ్మార్పీస్ పాదయాత్ర..

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 9న భద్రాచలం నుంచి ప్రారంభమైన ఎమ్మార్పీస్ పాదయాత్ర గురువారం ఖమ్మం నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా జాతీయ అధికార ప్రతినిధి బర్రె భిక్షపతి, ఖమ్మం నియోజకవర్గ కన్వీనర్ అంజయ్య మాట్లాడుతూ.. మోసపూరిత వైఖరిని చాటుతున్న బీజేపీని ఎవరూ నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహరావు, రాము, శ్రీనివాస్, జనార్దన్, నాగేశవవు, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రెండున్నర క్వింటాళ్ల మిర్చి చోరీ

ఖమ్మంరూరల్: మండలంలోని ఎం.వెంకటాయపాలెంకు చెందిన రైతు బాలిన యాదగిరి కల్లెంలో బుధవారం రాత్రి రెండున్నర క్వింటాళ్ల మిర్చి చోరీకి గురైంది. రైతు యాదగిరి కల్లెంలో మిర్చి ఆరబెట్టి ఇంటికెళ్లాడు. గురువారం ఉదయం వచ్చే సరికి రాశిలో రూ.50వేల విలువైన మిర్చి చోరీకి గురైందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గేదె మృతి

నేలకొండపల్లి: మండలంలోని బోదులబండ చివర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ కావటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం షేక్ మీరాకు చెందిన మేకపోతు మృతి చెందగా, గురువారం అదే ప్రాంతంలో మేతకు వెళ్లిన గేదే విద్యుదాఘాతంతో మృత్యువాత పడింది. ఈమేరకు సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది చేరుకుని కనెక్షన్ తొలగించారు. కాగా, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ అవుతోందని చెప్పినా అధికారులు పట్టించోలేదని గ్రామస్తులు, బీజేపీ నాయకుడు మోహినుద్దీన్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేపకుంట్లలో ఇరువర్గాల ఘర్షణ

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్లలో గురువారం శ్రీరామనవమి వేడుకల తర్వాత భోజనాల వద్ద ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనపై ఇంటికి వెళ్లిన కూడా చర్చించుకుంటూ పాతకక్షలను దృష్టిలో పెట్టుకుని ఘర్షణకు దిగినట్లు తెలిసింది. ఈసందర్భంగా ఇద్దరు మహిళలకు సైతం గాయాలు కాగా, ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

అన్ని రకాల నిత్యావసరాలు అందించాలి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కేజీల సన్న బియ్యం ఉచితంగా అందజేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. శిరోమణి, పీవైఎల్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శులు ఎస్‌వీ రాకేష్, ఝాన్సీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో అర్హులైన వారికి రేషన్, నిత్యావసరాలతో పాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యమాలకు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 5 కేజీల చొప్పున సన్నబియ్యంతో పాటు 12 రకాల నిత్యావసరాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ షాపుల) ద్వారా ఉచితంగా పంపిణీ డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి, సబ్సిడీ కూడా ఎత్తేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటి సాధనకై వచ్చే నెల 1 నుంచి 15 వరకు గ్రామాలు, నగరాల్లో ప్రజాభిప్రాయం సేకరణ నిర్వహిస్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు గంటా శ్రీను, పీవైఎల్, పీఓడబ్ల్యూ ఉపాధ్యక్షులు భరత్, మంగతాయి, జిల్లా నాయకులు ధరణి, లక్ష్మి, రవీందర్, పావని, బోస్, శ్రీకాంత్, ప్రణయ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

నేటి ఖత్మే ఖురాన్ వేడుకను జయప్రదం చేయండి

ఖమ్మంఅర్బన్/ ఖమ్మం మామిళ్లగూడెం: నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇదారా మదర్సాలో శుక్రవారం రాత్రి నిర్వహించే ఖత్మే ఖురాన్ వేడుకను జయప్రదం చేయాలని మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ ఒక ప్రకటనలో తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా తొలి అంకంలో ప్రత్యేక తరావీహ నమాజ్‌లో ఖురాన్ పఠనం పూర్తి చేసిన సందర్భంగా ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అరబీ మదర్సాల సలహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఖవీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన అనంతరం ప్రత్యేక ప్రార్థన చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు మదర్సాలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని, ముస్లిం సోదరులు తమ కుటుంబాలతో కలిసి ఈ వేడుకకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే


సంఘటన స్థలంలో ఎమ్మెల్యే కందాల

ఖమ్మంక్రైం: నగరంలోని బైపాస్ రోడ్డు మున్నేరు వంతెన వద్ద గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ క్రమంలో భద్రాచలం నుంచి వస్తున్న పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సంఘటన స్థలంలో ఆగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పోలీసులతో క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి పూర్తి వివరాలు తెలియలేదు. శ్రీరామనవమి వేడుకల్లో బందోబస్తు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై సమాచారం అందలేదని టూటౌన్ పోలీసులు తెలిపారు.


ప్రమాదంలో గాయపడిన వ్యక్తి

అటెన్షన్ ప్లీజ్

నిర్మించారు.. వదిలేశారు !



నేలకొండపల్లి మండలం కోనాయిగూడెంలో 2018-19 ఏడాదిలో ఎస్‌సీఎస్‌డీఎఫ్ నిధులు కింద రూ.7.50 లక్షలతో కమ్యూనిటీ హాళ్లను నిర్మించారు. మండలంలో పలు గ్రామాల్లో వీటిని నిర్మించినప్పటికీ నేటికీ ప్రారంభించకుండా ఇదిగో ఇలా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఇప్పటికైనా వినియోగంలోకి తీసుకొచ్చేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

- నేలకొండపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : శ్రీనివాస్, ఏఈ, నేలకొండపల్లి, పీఆర్
సెల్ నంబర్ : 88971 38411